## వరల్డ్ కప్‌లో..
# భద్రాద్రి తేజం

- ఫైనల్‌లో కీలక పాత్ర పోషించిన త్రిష
- భద్రాచలంలో క్రీడాకారులు సంబరాలు

4వ పేజీలో..




keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
మంగళవారం 31, జనవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## ఫిబ్రవరిలో
# పోడు పట్టాలు

- అర్హులైన గిరిజనులందరికీ న్యాయం జరగాలి
- అధికారులు సన్నద్ధమవ్వాలి
- స్త్రీ-శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖల మంత్రి సత్యవతి రాథోడ్



(ఖమ్మం-కెరటం న్యూస్) :

పోడు భూముల పట్టాలను అర్హులకు పంపిణీ ఫిబ్రవరి నెలలో జరిగేలా అధికారులు సన్నద్ధం చేయాలని రాష్ట్ర స్త్రీ- శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మంత్రి, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి కలెక్టర్లతో పోడు భూములు, కంటి వెలుగు, మన ఊరు మన బడి, పామ్ ఆయిల్ సాగు, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, జి.ఓ. 58, 59, ఐడి ఒసిలపై వీడియో మిగతా 2లో..

## మీ ఆశీస్సులు ఉన్నంత వరకు



# ఎవరేం చేయలేరు..

- అధికార మదంతో ఇబ్బందులకు గురిచేశారు..
- నమ్ముకున్నోళ్లకూ అన్యాయం చేశారు
- మీ అభిమానం ఇలాగే ఉండాలి..
- మధిర ఆత్మీయ సమావేశంలో పొంగులేటి

(బోనకల్-కెరటం న్యూస్):

**అధికారమదంతో** కొందరు తనను ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని.. మీ అభిమానం ఉన్నంత వరకు శీనన్నను ఎవరూ ఏమీ చేయలేరని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం బోనకల్‌లో నిర్వహించగా... పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅథితిగా హాజర మిగతా 2లో..



## గ్రీవెన్స్ ఫిర్యాదులను
# పరిష్కరించాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరణ



(ఖమ్మం-కెరటం న్యూస్) :

గ్రీవెన్స్ డే లో ప్రజలు సమస్యల పరిష్కారానికి సమర్పించిన దరఖాస్తులను వెంట వెంటనే చర్యలు చేపట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఐడిఒసి సమా వేశ మందిరంలో గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దర ఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ, సంబంధిత శాఖ అధికారికి అందజేశారు.

ఈ సందర్భంగా వేంసూరు మండలం కుంచ పర్రి గ్రామానికి చెందిన గాదె రామారావు తనకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయగరలని సమర్పించిన దరఖాస్తును కలెక్టర్, తగుచర్యకై డిఆర్డీఓను ఆదేశించారు. కొణిజేర్ల మండలం, పెద్దమునుగాల కు చెందిన కొంగర వెంకటేశ్వర్లు, తనకు సర్వే నెం. 200/ఊ/ఆ/2 లో ఉన్న భూమికి మిస్సింగ్ సర్వే నెం లో వచ్చిందని, సరిచేయుటకు కోరగా, ధరణి సూపరింటెండెంట్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. మధిర రామాలయం వీధి నుండి అవధానుల భాస్కర్ రావు, తనకు ఆత్కూరులో సర్వే నెం. 206, 207 లలో కల 3.27 ఎకరాల భూమిలో, ఉత్తరం, దక్షిణం లలో ఉన్న భూముల రోజువారి వాడకం నీరు వస్తుందని, తగుచర్యకై కోరగా, మధిర తహసీల్దార్ ను పరిశీలించి చర్యకై కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం మాటూరు గ్రామానికి చెందిన షేక్ మైబూబ్ బి, తాను వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీఓకు మిగతా 2లో..

## ఫిబ్రవరి 1న ముదిగొండలో మంత్రులు నిరంజన్‌రెడ్డి, పువ్వాడ
# పర్యటన



3లో

# ఫిబ్రవరిలో పోడు పట్టాలు

(మొదటిపేజీ తరువాయి..)

సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, పోడు భూముల సమస్యకు సంబంధించి సీఎం కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, ఇప్పటికే క్షేత్ర స్థాయిలో వంద శాతం సర్వే, గ్రామ సభలు పూర్తి చేసామని అన్నారు. ఫిబ్రవరిలో పోడు భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని, దీనికి అవసరమైన చర్యలు అధికారులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అడవులను సంరక్షిస్తూనే, చట్టానికి లోబడి సాగు చేస్తున్న గిరిజన, గిరిజనేతర రైతులకు పోడు భూముల పట్టాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాల వారీగా మరొకమారు సమీక్షించుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, పెద్ద ఎత్తున చర్చ జరిగి సబ్ కమిటీ ఏర్పాటు చేసి సమస్యను కొలిక్కి తీసుకొని రావడం జరిగిందని అన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీ అనంతరం మరో ఇంచ్ భూమి కూడా ఆక్రమణకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు ఆయన సూచించారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులు, అన్ని పక్షాల ప్రతినిధులతో తదుపరి గ్రామాలో అటవీ సంరక్షణకు కట్టుబడి ఉండేలా, తదుపరి ఆక్రమణ కాకుండా తీర్మానం చేయాలని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ అర్హులందరికీ పోడు పట్టాల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లకు సూచించారు. జిల్లా కలెక్టర్ లకు సంబంధించిన డి.ఎల్.సి. మాడ్యుల్స్ ఈ రోజు నుండి అందుబాటులోకి వస్తాయని, రెండు రోజుల్లో ఎస్.డి.ఎల్.సి. నుంచి వచ్చిన దరఖాస్తుల పై తుది నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ లను సిఎస్ ఆదేశించారు. గ్రామ సభల తీర్మానాలు, ఎస్.డి.ఎల్.సి. మధ్య ఉన్న గ్యాప్ పై జిల్లాలో కలెక్టర్ లు సమీక్షించాలని, గిరిజనులకు సంబంధించి చట్టం ప్రకారం రెండు ఆధారాలు ఉంటే తప్పనిసరిగా ఆమోదించాలని సీఎస్ పేర్కొన్నారు. పోడు భూముల పట్టాల కోసం వచ్చిన దరఖాస్తు తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని సీఎస్ అన్నారు. జిల్లాలో కలెక్టర్ లు ముందస్తుగా ఎస్.డి.ఎల్.సి పూర్తి చేసిన దరఖాస్తులను ఆమోదించి ఫిబ్రవరి 6 నాటికి పోడు భూముల పట్టాలు ప్రింటింగ్ పూర్తి చేసి ముఖ్యమంత్రి నిర్ణయించే తేది నుండి పంపిణీ కోసం సన్నద్ధంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు. ప్రజల దశాబ్దాల కలను ప్రభుత్వం సాకారం చేస్తూ పట్టాలు పంపిణీ చేస్తుందని, జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరాలని, ఎస్.డి.ఎల్.సి హెూల్డ్‌లో పెట్టిన దరఖాస్తులు, తిరస్కరించిన దరఖాస్తులను కలెక్టర్‌లు మరోమారు పరిశీలించి మార్గదర్శకాల ప్రకారం రెండు ఆధారాలు ఉంటే ఆమోదించాలని సీఎస్ ఆదేశించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంటి వెలుగు, టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ, మన ఊరు- మన బడి, ఆయిల్ పామ్ సాగు అంశాల పై కలెక్టర్ లతో సీఎస్ చర్చించారు.

కంటి వెలుగు శిబిరాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 12,81,774 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 2.94 లక్షల మంది రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేశామని, 2.05 లక్షల మంది ప్రజలకు ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల ఆర్డర్ చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా పర్యటించాలని, వారి ఫీడ్ బ్యాక్ తీసుకుని కలెక్టర్ లు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు.

రాష్ట్రంలో చేపట్టిన టీచర్ల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగే విధంగా కలెక్టర్ లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉపాధ్యాయుల నుంచి అభ్యంతరాలు, ఫిర్యాదు స్వీకరణకు గ్రీవెన్స్ విభాగం ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాలో ఉపాధ్యాయులు కోసం ప్రత్యేకంగా మెడికల్ బోర్డు, సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు మన బడి కింద పూర్తి చేసిన పాఠశాలలను ఫిబ్రవరి 1న పండుగ వాతావరణం లో ప్రారంభించాలని, విద్యార్థులు, తల్లితండ్రులను భాగస్వామ్యం చేయాలని, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 57 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు పెంచడం జరిగిందని, మార్చి చివరి నాటికి మరో 60 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి 5 వేల ఎకరాల, డ్రిప్ ఇరిగేషన్ సంబంధించి 18 వేల ఎకరాల బిల్లులు వెంటనే సమర్పించాలని , 24 గంటలో చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలలోని 20 వేల ఎకరాల భూమిలో డ్రిప్ ఇరిగేషన్ పరిపాలన అనుమతులు జారీ చేసామని, సదరు భూములలో త్వరగా డ్రిప్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్లకు సీఎస్ సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 17 సమీకృత కలెక్టరేట్ భవనాలను ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయం తప్పనిసరిగా ఐడిఓసి నుంచి విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పోడు భూముల పట్టాల పంపిణీకి సూచనల ప్రకారం సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మన ఊరు-మన బడి క్రింద పూర్తిస్థాయిలో పనులు చేపట్టిన మోడల్ పాఠశాలలను పండుగ వాతావరణం లో పునఃప్రారంభం చేస్తామన్నారు. కంటి వెలుగు కార్యక్రమంపై ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. జీవో 58 క్రింద 3198, జీవో 59 క్రింద 1617 దరఖాస్తులు అమోదించినట్లు తెలిపారు. జిల్లాలో టీచర్ల బదిలీలు పదోన్నతులకు సంబంధించి సినియార్టి జాబితా, ఖాళీల జాబితా ఆన్ లైన్ లో నమోదు చేసామని, మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి పరిశీలించామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, డిఆర్వో శిరీష, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, డిఇఓ సోమశేఖరశర్మ, డిఎంహెచ్ఓ డా. బి. మాలతి, డిటిడబ్ల్యుఓ కృష్ణ నాయక్, హార్టీకల్చర్ ఎడి కె. అనిత, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మీ ఆశీస్సులు ఉన్నంత వరకు

# ఎవరేం చేయలేరు..

(మొదటిపేజీ తరువాయి..)

య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా మీరందరూ నేను ఒంటిరివాడిని కాదని అభిమానం చూపిస్తున్నారన్నారు. జిల్లాలోని కొందరు ముఖ్యులతో పాటు బీఆర్ఎస్ పెద్దలు సైతం తనపై కుట్రలు పన్నారని ఆరోపించారు. వైఎస్ఆర్ సీపీలో ఉన్న తాను బీఆర్ఎస్ పార్టీ పెద్దల మాట విని వందల మంది ముఖ్యనాయకులు, వేలమంది అనుచరులు, లక్షల మంది కార్యకర్తలతో బీఆర్ఎస్ పార్టీలో చేరితే నమ్మక ద్రోహం చేశారన్నా రు. పార్టీలో చేరక ముందు ఇచ్చిన వాగ్దానాలను పార్టీలో చేరిన తర్వాత నెరవేర్చలేదని, తద్వారా నన్ను నమ్ముకున్న ఎంతో మంది నాయకులకు అన్యాయం జరిగిందన్నారు. చేతకాక ప్రజాభిమానం పొందలేని కొందరి ఓటమికి నేను కారణమనే నెపం నెట్టి టికెట్ ఇవ్వలేదన్నారు. అంతేకాదు.. వేరేపార్టీకి చెందిన ఓ వ్యక్తిని గులాబీ పార్టీలో చేర్చుకుని టికెట్ ఇచ్చి మోసం చేయడమే కాకుండా.. పార్టీ తప్పకుండా చూసుకుంటుందని చెప్పి మాయమాటలు చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలిటిక్స్ లోకి వచ్చిన కొత్తలో శీనన్న ఎవరో పూర్తిగా తెలియకుండానే బ్రహ్మరథం పట్టారని.. ఇప్పుడు కూడా అదే అభిమానం చూపడం సంతోషంగా ఉందన్నారు. ఏది ఏమైనా మీ ఆశీర్వాదాలు తప్పక ఉండాలని కోరారు.



## గ్రీవెన్స్ ఫిర్యాదులను

# పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి..)

తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ 48వ డివిజన్, వెంకటేశ్వర నగర్ నుండి కాళీ యాకలక్ష్మి తనకు ప్రధానమంత్రి ముద్రా యోజన పథకం క్రింద ఋణ మంజూరు ఇప్పించగలందులకు కోరగా, కలెక్టర్ ఎల్డిఎం ను తగుచర్యలకై ఆదేశించారు. అర్బన్ మండలం ఆగ్రారం కాలనీ నుండి పిల్లి ముత్యాలమ్మ, తనకు పండ్ల వ్యాపారం చేసుకోవడానికి 4 చక్రాల బండి ఋణం ద్వారా ఇప్పించగలందులకు కోరగా, ఇడి ఎస్సి కార్పోరేషన్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం ఖాన్ ఖాన్ పేట నుండి భూక్యా మాధవి, తన భర్త పేర, పెనుబల్లి మండలం గౌరారం గ్రామంలో 2 ఎకరాల పట్టా భూమి ఉన్నట్లు, అట్టి భూమిని తన భర్త మరణించినందున వారసత్వంగా పేరు మార్పిడికి చేసిన దరఖాస్తుకు చర్యలకై కోరగా, విచారణ చేసి, తగుచర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. సంభానినగర్ తాండ, కూసుమంచి నుండి బానోతు హరిబాబు, ఇందిరలు, తమకు ముగ్గురు ఆడపిల్లలు మనోవైకల్యంతో ఉన్నారని, వారి సంరక్షణకు ప్రభుత్వం నుండి వచ్చే ప్రయోజనాలు కల్పించాలని కోరగా, జిల్లా సంక్షేమ అధికారి, డిఆర్డీఓ, జిల్లా వైద్యాధికార్లను తగుచర్యలకై కలెక్టర్ ఆదేశించారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా బాధ్యులు జీవో 17ను రద్దు చేయాలని, దివ్యంగుల వివాహ ప్రోత్సాహకాలు విడుదల చేయాలని, స్వయం ఉపాధికి నిధులు విడుదల చేయాలని కోరగా, జిల్లా సంక్షేమ అధికారి, డిఆర్డీఓ లు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారిణి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులను స్మరించుకొని

# స్ఫూర్తి పొందాలి: కలెక్టర్

(ఖమ్మం-కెరటం న్యూస్) :

అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి త్యాగాలను స్మరించుకుంటూ, సోమవారం ఐడిఓసి లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, జిల్లా అధికారులు 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మాగాంధీ అమరులైన జనవరి 30 వ తారీకున అమరవీరుల దినోత్సవం చేపడుతున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకొని, వారి జీవితాలతో స్ఫూర్తి పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, డిఆర్వో శిరీష, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 1న ముదిగొండలో మంత్రులు నిరంజన్‌రెడ్డి, పువ్వాడ

# పర్యటన

- రాష్ట్ర మంత్రుల పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు
- మాధారం గ్రామంలో రైతు వేదిక ప్రారంభోత్సవం, సభ కార్యక్రమ ఏర్పాట్లుపై నాయకులతో సమీక్ష



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఫిబ్రవరి 1వ తేదీ ముదిగొండ మండలం లో రాష్ట్ర మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు మరియు పువ్వాడ అజయ్ కుమార్ గారు పర్యటించనున్నారు అందులో భాగంగా సోమవారం నాడు సాయంత్రం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ముదిగొండ మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మండల పరిధిలోని మాధారం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు వేదిక ప్రారంభోత్సవం చేసి అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో వారు పాల్గొంటారని లింగాల కమల్ రాజు గారు తెలిపారు అలానే మాధారం గ్రామంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రైతు వేదిక ను మరియు సభ స్థలాన్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి లింగాల కమల్ రాజు గారు పరిశీలించారు.



# కేంద్రాన్ని ఎండగడతాం

- బడ్జెట్ సమావేశాల్లో అన్ని అంశాలను ప్రస్తావిస్తాం
- తెలంగాణాపై కుట్రలు సహించం
- రైతు , ప్రధాన సమస్యలపై చర్చకు పట్టుబట్టాం
- గవర్నర్లను అడ్డుపెట్టుకొని రాజకీయ కుట్ర
- అఖిల పక్ష భేటీలో బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, కె. కేశవరావు



**న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణా రాష్ట్రానికి సంబంధించిన అన్ని ప్రధాన అంశాలను పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, తెలంగాణపై కుట్రలను పెద్దఎత్తున ఎండగడతామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టంచేశారు.అఖిల పక్ష సమావేశంలో పార్టీ పార్లమెంటరీ నాయకుడు కె. కేశవరావు తో కలసి పాల్గొన్న ఎంపీ నామ అనంతరం విలేకరులతో మాట్లాడారు. అఖిలపక్ష సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించినట్లు నామా తెలిపారు. అన్ని ప్రధాన అంశాలను పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కనీస మద్దతు ధరకు చట్టబద్దత, రైతుల ఆదాయం డబుల్ చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ హామీలపై అఖిల పక్ష సమావేశం లో చర్చకు పట్టుబట్టామన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, మహిళ రిజర్వేషన్ బిల్లు అంశాలను బడ్జెట్ సమావేశాల్లో తప్పకుండా లెవనెత్తామన్నారు. బిల్లుల ఆమోదం మీద మాత్రమే కాదు దేశ సమస్యలపై దృష్టి పెట్టాలని కేంద్రానికి చెప్పామని తెలిపారు. ఎస్బిఐ, ఎల్ఐసి షేర్లు పడిపోవడాన్ని కూడా లెవనెత్తామని నామ వివరించారు.కాగా బడ్జెట్ సమావేశాల దృష్ట్యా సజావుగా సభలు సాగేందుకు సహకరించాలని విపక్షాలను కేంద్రం కోరిందన్నారు.దేశ సమస్యలపైనా, గవర్నర్ వ్యవస్థపై చర్చ జరగాలని కూడా భేటీలో కోరామని నామ చెప్పారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు కే. కేశవరావు మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా ఒక రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఆమోదానికి న్యాయస్థానం సహాయం తీసు కుంటోందన్నారు. ప్రభుత్వంలో గవర్నర్ జోక్యం, పాత్ర ఎక్కువవుతుందని పేర్కొన్నారు. బిల్లులను పెండింగ్ లో పెట్టుకుంటూ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతు న్నారని ధ్వజమెత్తారు. బడ్జెట్ ను ఆమోదించను అంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని నడవకుండా చేయడమేనని అన్నారు. తమిళ నాడు, కేరళలో గవర్నర్ల పరిస్థితి చూస్తున్నా మని అన్నారు. అసెంబ్లీ సమావేశాలను ప్రొరోగ్ చేయనప్పుడు గవర్నర్ ను పిలవాల్సిన అవసరం లేదన్నారు. కావాలనే రాజ్యాంగ సమస్యలు సృష్టిస్తున్నారని అన్నారు.ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలు ఉన్నాయనే ఈ సమస్య అన్నారు.కోపరేటివ్ ఫెడరలిజం అంశంపై పార్లమెంట్లో చర్చ జరగాలని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బాయ్ కట్ చేయాలా వద్దా అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. త్వరలోనే వెల్లడిస్తామని కేశవరావు , నామ నాగేశ్వరరావు తెలిపారు.

## మాడురి సైదారావు తల్లి మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ వన్ టౌన్ కన్వీనర్ మడూరి సైదారావు తల్లి రాములమ్మ మృతి పట్ల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సైదారావు ను ఫోన్లో పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.మంత్రి పువ్వాడ పీఏ చిరుమామిళ్ల రవికిరణ్ రాములమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## న్యాయవాద దంపతులపై జరిగిన దాడి విషయంపై ప్రజా సంఘ నాయకుల సమావేశం, తీర్మానాలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహుజన న్యాయవాదులపై జరిగిన దాడిని గురించి సమీక్ష సమావేశం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగినది జరిగినది ఈ కార్యక్రమంలో ఈ క్రింది తీర్మానాలను ప్రతిపాదించి ఆమోదించటం జరిగినది

1,ఈ దాడిలో ప్రధాన విందుతుడైన సిపిఐ నాయకుడు కర్నాటి భాను ప్రసాద్ అతని కిరాయి గుండాలను ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదు జాప్యానికి గల కారణం ఏమిటి

2,హైదరాబాద్ కేంద్రంగా ఈ సంఘటనపై ఉద్యమం చేయడానికి సమాయత్తం అవుతున్నాం

,3 ఈ విషయంపై గౌరవ గవర్నర్ గారిని,హోమ్ మినిస్టర్ గారిని, మానవ హక్కుల కమిషన్ వారిని, మహిళా కమిషన్ వారిని, లోకాయుక్త వారిని బీసీ సంక్షేమ శాఖ మాత్యులను, ఎస్సీ సంక్షేమ శాఖ మాత్యులను ఎస్సీ కమిషన్ వారిని, బీసీ కమిషన్ వారిని, కలువటానికి సిద్ధమై నాము. 4నిందితులను అరెస్టు చేసే వరకు వివిధ రూపాల నిరసన కార్యక్రమాలను చేపట్టాలని తీర్మానించనైనది. ఈ సమావేశంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజా సంఘాల ఐక్యవేదిక, చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు, జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం,బద్రు నాయక్, తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బేడ బుడగ జంగం సేవా సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎదురుగట్ల చిట్టి మల్లు,ఆర్ పి ఐ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జ్ నకరికంటే సంజీవరావు, మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు కొరెపల్లి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్ ,గాదరి బాబు, షేక్ మస్తాన్, టి ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల దిలీప్, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ ,ఐ నరసింహారావు, సునీల్ ,ప్రణయ్, గోపి ,ఎదురు గట్ల అభిరామ్ యువ నాయకుడు, పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



**ఖమ్మం, జనవరి30, కెరటం న్యూస్**

గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గాంధీచౌకిలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ వనమా వేణుగోపాలరావు (సూరి) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పలువురు వక్తలు గాంధీ గురించి వారు చేసిన సేవలు గురించి వక్కాణించడం జరిగింది. అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, వర్తక సంఘం అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, ఖమ్మం వ్యాపార పుర ప్రముఖులు వేములపల్లి వెంకన్న, డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ రవీంద్రనాథ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, డాక్టర్ ప్రశాంతి, వూట్ల కృష్ణవేణి, డాక్టర్ భారవి, రవి మారుత్, కుంచం కృష్ణారావు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ కప్‌లో.. భద్రాద్రి తేజం



## ఫైనల్లో కీలక పాత్ర పోషించిన త్రిష భద్రాచలంలో క్రీడాకారులు సంబరాలు

**భద్రాచలం, కెరటం న్యూస్**

అండర్-19 వరల్డ్ కప్ లో తెలంగాణ తేజం,భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష అద్భుత ప్రతిభ కనబర్చింది. బౌలింగ్, బ్యాటింగ్ లో, రాణించి వరల్డ్ కప్ సాధనలో తనవంతు పాత్ర గొంగడి త్రిష పోషించింది. ఆదివారం జరిగిన ఫైనల్స్ లో ఇంగ్లండ్ పై భారత జట్టు విజయభేరి మోగించి కప్ సొంతం చేసుకుంది. 68 పరుగులకే ఇంగ్లాడ్ జట్టును ఆలౌట్ చేసిన భారత్.. అనంతరం బ్యాటింగ్ చేపట్టగా త్రిష అద్భుత ఆటతీరును ప్రదర్శించింది. 24 పరుగుల వ్యక్తిగత స్కోర్ ను సాధించి సౌమ్య తివారితో కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేసి అండర్-19 వరల్డ్ కపన్ను దేశానికి అందించింది. ఉమెన్ ఆఫ్ ద సీరీస్ గా నిలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ ను క్యాచ్ ద్వారా ఔట్ చేసి మ్యాచు మలుపుతిప్పింది. దీంతో త్రిష సొంతూరైన భద్రాచలంలో క్రీడాభిమానుల ఆనందానికి హద్దే లేదు.మ్యాచ్ ఆద్యంతం టీవీల్లో వీక్షించారు. గెలిచిన అనంతరం రోడ్లపైకి వచ్చి సంబరాలు జరిపారు. బాణాసంచా కాల్చుతూ జయహో భారత్ నినాదాలు చేశారు. తొలి వరల్డ్ కప్ టోర్నీలో 'మెరిసిన త్రిష' భద్రాచలంలో జిమ్ నిర్వహించే గొంగడి రామిరెడ్డి కుమార్తె



అయిన త్రిషను చిన్నతనం నుంచే క్రికెట్ లో తీర్చిదిద్దారు. ఎనిమిదేళ్ల వయసులోనే జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో రాణించి ఉమెన్ ఆఫ్ ద సిరీస్ గా నిలిచింది. స్థానిక కళాశాల క్రీడా మైదానం లో త్రిషకు ఓనమాలు నేర్పి న రామిరెడ్డి, తన కూతురును అంతర్జాతీయ క్రీడాకారిణిగా తీర్చిదిద్దేందుకు హైదరాబాద్ కు కుటుంబాన్ని తరలించి, త్రిషను ఆల్ రౌండర్ గా తీర్చిదిద్దారు.ఇటీవల అండర్-19 జట్టు తరపున శ్రీలంక, వెస్టిండీస్, న్యూజిలాండ్ సిరీస్ లో రాణించటంతో అండర్-19 వరల్డ్ కప్ జట్టుకు త్రిషను ఎంపిక చేశారు. అండర్-19 వరల్డ్ కప్ తొలిసారిగా ఎంపికవడంతో పాటు తొలిమ్యాచ్ లోనే అద్భుతంగా ఆడి వరల్డ్ కప్ సాధనకు దోహదం చేయడం విశేషం.స్కాట్లాండ్ తో ఆడిన ఆటలో 51 బంతుల్లో 57 పరుగులు సాధించింది.భవిష్యత్ లో మరింతగా రాణించాలని, త్రిషకు 'భద్రాద్రి రామయ్య' ఆశీస్సులు ఉండాలని ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# సుడా చైర్మన్ పీఏ అమన్ వివాహానికి హాజరైన ప్రముఖులు



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ పీఏ అమన్ అలీ వివాహానికి హాజరై ఆశీర్వదించిన సుడా చైర్మన్ విజయ్ కుమార్, మంత్రి పీఏ చిరుమామిళ్ల రవి కిరణ్ మరియు నాయకులు బత్తుల మురళి గారు,పైడిపల్లి సత్యనారాయణ.

# దోసపాటి కల్పన కు నివాళి అర్పించిన బాణోత్ మదన్ లాల్

**వైరా, కెరటం న్యూస్**



వైరా మున్సిపాలిటీ పరిధిలో 5 వార్డు లో దోసపాటి రవి భార్య దోసపాటి కల్పన ఖమ్మం లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న బాణోత్ మదన్ లాల్ వైరా వచ్చి దోసపాటి కల్పన భౌతిక ఖాయం వద్ద పూల మాల వేసి నివాళి అర్పించారు.అనంతరం దోసపాటి రవి ని మదన్ లాల్ పరామర్శించారు,నివాళి అర్పించిన వారిలో 5 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్,,మాదినేని దుర్గా ప్రసాద్,కొత్తా వెంకటేశ్వరరావు,కీలారి కిరణ్,దోంంతేబోయన గోపి యాదవ్,నల్లగొండ నాని,మదుపల్లి క్రిష్ణా,యంద్రతి గోపాలరావు, రంగ సత్యనారాయణ, లక్ష్మి నారాయణ, తదితరులు ఉన్నారు

# జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఏఐసీసీ ఆదేశానుసారం టీ పీ సీసీ , సీ ఎల్పీ పిలుపు మేరకు ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ సెప్టెంబర్ 07న కన్యాకుమారి నుంచి చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ముగింపు కార్యక్రమ సందర్భాన్ని పురస్కరించుకొని రాహుల్ గాంధీకి సంఘీభావంగా దేశవ్యాప్తంగా జరిగే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనములో జిల్లా, నగర కాంగ్రెస్ ఆద్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించినారు. జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అద్యక్షులు మహ్మద్ జావేద్ గారు,నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు అలంకరించి,ఘననివాళులు అర్పించినారు. రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర పెద్దఎత్తున విజయవంతం అయిన సందర్బంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనములో సర్వమత గురువులతో ప్రార్ధనలు నిర్వహించి, టపాసులు కాల్చి,మిఠాయిలు పంచినారు అదేవిధంగా నాయకులతో కలిసి గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి,ఘననివాళులు అర్పించినారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ళా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ కాంగ్రెస్ శ్రేణుల్లో స్ఫూర్తిని నింపారని అన్నారు.స్వాతంత్ర పోరాటమైనా, స్వాతంత్రానంతరం దేశాన్ని ఏకం చేయాలన్నా స్వాతంత్ర దేశాన్ని సామాజికంగా ఆర్థికంగా, వైజ్ఞానికంగా ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలన్నా గత 137 ఏండ్లుగా భారతదేశ ప్రగతికి కాంగ్రెస్ కుటుంబం అంకితమై ఉందని రాహుల్ గాంధీ యాత్రతో స్పష్టం అవుతుందని తెలిపారు. నేడు భారతదేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని ప్రతి ఇంటికి ఐక్యత, సౌభ్రాతృత్వ సందేశాన్ని తీసుకెళ్లడానికి హాత్ సే హాత్ యాత్ర ప్రారబించినట్టు ఏఐసీసీ తెలిపిందని అన్నారు.మోడీ ప్రభుత్వంలో నిరుద్యోగం 45 ఏండ్ల గరిష్ట స్థాయికి చేరుకుందని అన్నారు. 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అన్నారు. డిమానిటైజేషన్, జిఎస్టి కారణంగా 23 కోట్ల మంది పేదరికంలో నెట్టబడ్డారని అన్నారు.మోడీ అన్ని వ్యవస్థలను నాశనం చేశారని ఆరోపించారు.నేడు దేశ రాజకీయాలు శాశిస్తామని చెబుతున్న బీ ఆర్ ఎస్ పార్టీ బంది పోట్ల రాక్షస సమితి పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులన్ని అసంపూర్తిగా ఉన్నాయని కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఏటీఎంల మారిందని అన్నారు. పోడు భూములకు పట్టాలిస్తానని నమ్మబలికి పోడు సాగుదారులను బీఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క వర్గాన్ని ఆధుకోలేదని అన్నారు. తెలంగాణకు న్యాయం చేయలేనోడు దేశాన్ని ఎలా బాగు చేస్తాడో ప్రజల ఆలోచించాలని తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీ జోడోయాత్ర స్ఫూర్తిగా ప్రజా సమస్యలపై పోరాడతామని అన్నారు. దేశమంతటా ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ

ఎంతో శ్రమిస్తున్నారని, ఇటువంటి సమయంలో వారికి అండగా ఉండడం ఎంతో అవసరమని అన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్రలో ప్రజా ధారణ ఆశించిన కంటే ఎక్కువ లభించిందని యావత్తు దేశం రాహుల్ గాంధీ నాయకత్వం కోరుకుంటుందని అన్నారు. జోడో యాత్ర స్ఫూర్తితో హాత్ సే హాత్ యాత్ర ను విజయవంతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు,జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూర రవిశంకర్, సయ్యద్ హుస్సేన్,మద్ది వీరారెడ్డి, మూడుముంతల గంగరాజు యాదవ్, వనం రంగదం,ఏలూరి రవికుమార్,కోటేరు నర్సిరెడ్డి, ఖమ్మం నగర కాంగ్రెస్ కార్పోరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్,పల్లెబోయిన భారతిచంద్రం,నగర బి సి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, పాలకుర్తి నాగేశ్వరరావు,దిరిశాల చిన్నవెంకటేశ్వరరావు,భూక్యా బాలాజి నాయక్,బోజడ్ల సత్యనారాయణ,వసీం, కిలారి అనిల్,దొడ్డా ప్రవీన్,శంకర్ నాయక్, కొట్టెముక్కల నాగేశ్వరరావు,బండి నాగేశ్వరరావు,గౌస్,మహమూద్,కరుణాకర్ రెడ్డి,పిట్టల చంద్రశేఖర్,క్రిష్ణయ్య,గజ్జి సూర్యనారాయణ, ఇబ్రహీం, తుపాకుల వెంకన్న, మీరా, షబ్బీర్, గుడిపల్లి గోపి,రెంటాల ప్రసాద్,డేగల ఉపేందర్ సరేష్ తదితర నాయక్కులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంటల సాగు లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు

# చర్యలు చేపట్టాలి





**కెరటం న్యూస్** ఖమజనవరి 30:
జిల్లాలో నిర్దేశిత ఆయిల్ పామ్ పంటల సాగు లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఐడివోసి కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లాలో ఆయిల్ పామ్ సాగుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2022 %--% 23 ఆర్థిక సంవత్సరానికి 12,100 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే లక్ష్యాన్ని ఏర్పరచినట్లు తెలిపారు. జనవరి, 2023 మాసాంతానికి లక్ష్యం 8,500 ఎకరాలకు గాను 28 జనవరి, 2023 నాటికి 7,207.85 ఎకరాలలో (85%) 1,694 మంది రైతులకు సంబంధించి భూముల్లో ఆయిల్ పామ్ పంటలను సాగు చేసినట్లు ఆయన అన్నారు. ఆయిల్ పామ్ తోటలను సాగు చేసేందుకు నీటి వసతి, విద్యుతు సౌకర్యం ఉన్న భూములు కలిగిన రైతులను గుర్తించాలని ఆయన తెలిపారు. పురోగతి లేని మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మండలం వారిగా మండల వ్యవసాయ అధికారులు ఆయిల్ పామ్ పంటల సాగుతో లాభాలు, సాగుకు వచ్చే సబ్సిడీ పై పూర్తి స్తాయి లో తెలియ జేస్తూ అవగాహన కల్పించాలన్నారు. ఆయిల్ పామ్ సాగుతో పాటు అంతర పంటలను సాగుచేయవచ్చన్నారు. జిల్లాలో 40 శాతానికి పైగా ఎస్సి, ఎస్టీ రైతులు ఉన్నట్లు, ఆయిల్ పామ్ సాగుపై వీరిలో చైతన్యం తేవాలన్నారు. ఆర్వోఎఫార్ భూముల్లో ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఉద్యానవన సహాయ సంచాలకులు కె. అనిత, ఉద్యానవన అధికారులు జి. సందీప్ కుమార్, జి. నగేష్, ఏ. వేణు, పి. అపర్ణ, కె. మీనాక్షి, ఎంఐ ఇంజనీర్ పి. నాగమణి, టీఎస్ ఆయిల్ ఫెడ్ డివిజనల్ అధికారి ఏ. బాలకృష్ణ, గోద్రెజ్ కంపెనీ ఏరియా మేనేజర్ రామకృష్ణ, ఫీల్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలు దేశ ఆర్థిక ప్రగతికి

# పట్టుకొమ్మలు



### పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి

**కెరటం న్యూస్ 30 దుమ్ముగూడెం**
పల్లెలు దేశా ఆర్థిక ప్రగతికి పట్టుకొమ్మలని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి అన్నారు సోమవారం పర్ణశాల పంచాయతీ పరిధిలో గల గోవిందాపురం గ్రామానికి కో ఆప్షన్ సభ్యురాలు సవలం పార్వతి ఇంటి దగ్గర నుండి సుమారు ఐదు కిలోమీటర్ల దూరం గల బక్కచింతలపాడు గ్రామం వరకు సెంట్రల్ ఫండ్ నిధులతోఆర్ %డ%బి రోడ్డు పనులకు శంకుస్థాపన ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెల్లం వరలక్ష్మి మాట్లాడుతూ దేశ ఆర్థిక ప్రగతికి పల్లెలే పట్టుకొమ్మలు. పల్లెలు అభివృద్ధి చెందాలంటే రోడ్డు మార్గం అనేది చాలా ముఖ్యం. రోడ్డు మార్గం ఉన్నప్పుడు మాత్రమే రవాణా సౌలభ్యం సులభంగా ఉంటుంది. రోడ్డు మార్గం ఉంటేనే పల్లెల యొక్క ఆర్థిక అభివృద్ధి శరవేగంగా సాగుతుంది. ఏజెన్సీ ప్రాంతంలో అనేకచోట్ల రవాణా వ్యవస్థ లేదు. కనుక ప్రభుత్వం స్పందించి ప్రతి గ్రామానికి రోడ్డు నిర్మాణాలు చేపట్టి, రవాణా వ్యవస్థను వేగవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తెల్లం భీమరాజు, కాంగ్రెస్ నాయకులు తెల్లం హరికృష్ణ, కాంట్రాక్టర్ వెంకటరమణ, తెల్లం ఆదయ్య, నరసయ్య, కంగాల భద్రయ్య, మరియు గ్రామ పెద్దలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అధికారులకు కలెక్టర్ సన్మానం





**ఖమ్మం, కెరటం న్యూస్ జనవరి 30:**
సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయడంలో ఉత్తమ సేవలు అందించిన రోడ్లు భవనాల శాఖ ఇఇ శ్యామ్ ప్రసాద్, ఏఇఇ విశ్వనాథ్, నిర్మాణం చేపట్టిన ఎస్ఆర్ఆర్ కంపెనీ బాధ్యులను సోమవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఐడిఒసి సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాణ్యత లో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న దానికంటే త్వరగా పూర్తి చేశారని, వారి సేవలను గుర్తించి సత్కరించినట్లు తెలిపారు. నిర్మాణ కాలంలో ఇల్లు, కుటుంబం విడిచి పనిలో నిమగ్నమయ్యారని, 3 - 4 జనరేషన్ లకు ఉపయోగపడే భవన నిర్మాణంలో పాలుపంచుకున్నారని అన్నారు. కలెక్టర్ సత్కరించిన వారిలో రోడ్లు భవనాల శాఖ ఇఇ శ్యామ్ ప్రసాద్, ఏఇఇ విశ్వనాథ్ తో పాటు ఎస్ఆర్ఆర్ కంపెనీ డైరెక్టర్ రంగయ్య, సైట్ ఇంజనీర్లు జగదీష్, వెంకటేష్, శ్రీనివాస్, భాను, గోల్కొండ ఫర్నీచర్ కాంట్రాక్టర్ ప్రశాంత్ లు వున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, డిఆర్వో శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐడిఓసిలో గాంధీ వర్ధంతి



**ఖమ్మం, కెరటం న్యూస్ జనవరి 30:**
అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి త్యాగాలను స్మరించుకుంటూ, సోమవారం ఐడిఓసి లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, జిల్లా అధికారులు 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మాగాంధీ అమరులైన జనవరి 30 వ తారీకున అమరవీరుల దినోత్సవం చేపడుతున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకొని, వారి జీవితాలతో స్ఫూర్తి పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, డిఆర్వో శిరీష, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

